## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:03 | సోమవారం ఆగస్ట్ 10, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# స్వర్ణాంధ్ర కోసం సంకల్పం



- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- దేశ నిర్మాణంలో పౌరుల భాగస్వామ్యం కీలకం
- ఆదివాసీల అభివృద్ధికి ఐదు అంశాల ప్రణాళిక
- అరకు కాఫీని గ్లోబల్ బ్రాండ్‌గా మారుస్తాం
- గిరిజన ప్రాంతాల్లో రూ.1000 కోట్లతో రహదారులు
- సురక్షిత తాగునీరు, ఉపాధి కల్పనకు ప్రాధాన్యం
- 60 వేల మందికి లబ్ధి చేకూరేలా ఎంఓయూలు
- నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగ అవకాశాలు
- 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం




**అమరావతి, ఆగష్టు 09**
దేశానికి, రాష్ట్రానికి విజన్ ఉన్నట్లే ప్రతీ పౌరుడికి ప్రత్యేక విజన్ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో నిర్వహించిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. 2047 స్వర్ణాంధ్ర సాధన కోసం ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**ఆదివాసీల సమగ్రాభివృద్ధి**
ప్రకృతిని ఆరాధిస్తూ జీవించే గిరిజనులకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 27.39 లక్షల మంది గిరిజనుల అభివృద్ధికై రూ.4,764 కోట్లు కేటాయించామని తెలిపారు. 2,336 గిరిజన ఆవాసాలకు రహదారి సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.

**అరకు కాఫీకి గ్లోబల్ గుర్తింపు**
అరకు కాఫీని అంతర్జాతీయ బ్రాండ్‌గా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. మరో లక్ష ఎకరాల్లో కాఫీ సాగును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పోడు వ్యవసాయం స్థానంలో ఆర్గానిక్ పంటలు పండించేలా గిరిజనులకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు.

**ఐదు కీలక అంశాల ప్రణాళిక**
రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి కల్పన అనే ఐదు అంశాలతో కార్యాచరణ అమలు చేస్తున్నామని చెప్పారు.

2లో

## పెద్ది సుదర్శన్ రెడ్డి ఇంటికి కేసీఆర్..



వరంగల్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ (ఖజ=) వరంగల్ జిల్లా నల్లబెల్లిలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. సుదర్శన్‌రెడ్డి కుటుంబసభ్యులను కేసీఆర్ పరామర్శించారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. సుదర్శన్ అత్యంత సాదాసీదా జీవితం గడిపారన్నారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పార్టీ తరఫున రూ.2.25 కోట్ల ఆర్థిక సహాయం చెక్కును కుటుంబసభ్యులకు కేసీఆర్ అందజేశారు.
కేసీఆర్ రాక నేపథ్యంలో నల్లబెల్లికి భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు తరలివచ్చారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసం వద్ద కార్యకర్తలు కిక్కిరిసిపోవడంతో స్వల్ప తోపులాట జరిగింది. పోలీసులు రంగంలోకి దిగి కేసీఆర్ కాన్వాయ్‌ను సుదర్శన్‌రెడ్డి నివాసం లోపలికి తీసుకెళ్లారు.

## మెడికో ప్రియాంక మృతి..

### ధ్రువీకరించిన కిమ్స్ వైద్యులు



2లో

- బాధితురాలు: ప్రియాంక (GSL కాలేజీలో డెర్మటాలజీ పీజీ విద్యార్థిని).
- స్వస్థలం: ఏక్లాస్‌పూర్ (జోగులాంబ గద్వాల జిల్లా); కుటుంబం హైదరాబాద్‌లో నివాసం.
- సంఘటన: రాజమహేంద్రవరం ప్రసాద్ ఆదిత్యమాల్ వద్ద మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు కారుతో బైక్‌ను మూడుసార్లు బలంగా ఢీకొట్టారు.

## బాలినేని కూటమిలో ఉన్నారని మౌనంగా ఉన్నాం: దామచర్ల జనార్దన్ కౌంటర్



2లో

ఒంగోలు: మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పై కరపత్రాలు ముద్రిస్తే పుస్తకాలు సరిపోవని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. కూటమిలో విభేదాలు సృష్టించేలా ఆయన మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.









## అధికారుల అక్రమం -చోటా కాంట్రాక్టర్ల ఆక్రమణం..!

పర్సంటేజీల కోసం ప్రభుత్వ అధికారుల అడ్డగోలు-అక్రమ సంపాదన కోసం కాంట్రాక్టర్ల దోపిడి రిజిస్ట్రేషన్ భూముల్లో రోడ్ల నిర్మాణానికి ప్రయత్నం...!!
కళ్ళు మూసుకుని ఎస్టిమేట్లు ఎంట్రెస్మెంట్లు జారీ చేస్తున్న సంబంధిత శాఖ అధికారులు.. నాయకులు అధికారుల అండతో పేద రైతుల రిజిస్ట్రేషన్ భూము లో రోడ్డు వేసేందుకు చోటా కాంట్రాక్టర్ల దౌర్జన్యం..!!
అధికారులు, రాజకీయ నాయకుల అండతో కూని అవుతున్న ప్రజాస్వామ్యం..!!



2లో

# సంపాదకీయం

## కమలంలో కాక్రోచ్ కలవరం!

రాజకీయ ప్రత్యర్థులను కట్టడి చేయడంలో విజయం సాధిస్తూ వచ్చిన ప్రధాని మోదీ అదే మార్గంలో యువతను కట్టడి చేయలేమని గుర్తించినట్టున్నారు. రాజకీయ నాయకులు, ఇతర ప్రముఖులకు అనేక బలహీనతలు ఉంటాయి. వాటిని ఉపయోగించుకొని వారందరినీ బీజేపీ పెద్దలు కట్టడి చేస్తూ వచ్చారు. ఈ కారణంగానే ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన అనేక గొంతులు మూగబోయాయి. యువత పరిస్థితి వేరు. పోరాడితే పోయేది ఏమీ లేదు– మహా అయితే సంకెళ్లు పోతాయి అన్నట్టుగా యువత ధోరణి ఉంటుంది. బొద్దింకల ఉద్యమంలో అదే కనిపించింది.

ఆరెస్సెస్ కూడా గత కొంత కాలంగా కేంద్ర పెద్దల పోకడల పట్ల సంతృప్తిగా లేదన్న ప్రచారం ఉంది. బొద్దింకల ఉద్యమం, ఆ తర్వాత బిహార్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఖాళీ చేసిన అసెంబ్లీ స్థానాన్ని ఉప ఎన్నికల్లో కోల్పోయిన తర్వాత ఆరెస్సెస్ పెద్దలు తమ అభిప్రాయాలను బాహాటంగా చెప్పడం మొదలెట్టారు. చర్చకు మరో రూపమే నిరసన అని, ప్రజాస్వామ్యంలో అది చట్టబద్ధమని, సమస్యలను పట్టించుకోకపోతే ఆందోళనలు పుట్టుకొస్తాయని, ఎన్నికల్లో విజయాలే నాయకత్వానికి నిదర్శనం కాదని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ తాజాగా చేసిన వ్యాఖ్యలు మోదీని దృష్టిలో పెట్టుకొని చేసినవే అన్న అభిప్రాయం ఏర్పడింది.

జంతర్ మంతర్ ఉద్యమం తర్వాత మోదీ కొంత డల్‌గా కనిపిస్తున్నారు. తాజా పరిణామాలు తొలి ఎదురుదెబ్బగా పేర్కొనవచ్చు. ఈ నేపథ్యంలో భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నుంచి మోదీకి అనూహ్య మద్దతు లభించింది. వారిద్దరూ మోదీని ఆకాశానికెత్తారు. మోతాదుకు మించి ప్రధానిని పొగిడారన్న అభిప్రాయం కూడా ఉంది. మోదీ బలంగా ఉన్నప్పుడు చంద్రబాబు 2019లో ఆయనతో గొడవ పెట్టుకున్నారని, ఇప్పుడు మోదీ బలహీనపడుతున్నప్పుడు అవసరానికి మించి నెత్తిన పెట్టుకుంటున్నారన్న అభిప్రాయం టీడీపీ నాయకుల్లోనే ఉంది.

తాము ప్రెషర్ గ్రూపుగా పనిచేస్తామని కాక్రోచ్ జనతా పార్టీ నాయకులు ప్రకటించడం శుభపరిణామం. రాజకీయాల్లో బురద పూసుకొనేవారు ఉంటారు కనుక ఆ బురదను కడిగే వాళ్లూ ఉండాలి. మన దేశంలో అంతో ఇంతో ప్రజాదరణ పొందిన వాళ్లు విజిల్ బ్లోయర్ పాత్ర ఎంచుకోకుండా రాజకీయాల్లోకి వెళ్లి కనుమరుగవుతున్నారు. అందుకే ఒత్తిడి తీసుకురాగలిగిన ప్రెషర్ గ్రూపు అవసరం.

మన దేశంలో ఏ ఒక్క వ్యవస్థ కూడా స్వతంత్రంగా పనిచేయడం లేదు. ఇంకా చెప్పాలంటే వాటిని పనిచేయనివ్వడం లేదు. పై వాళ్ల ఆదేశాలకు అనుగుణంగా వ్యవస్థలు నడుచుకుంటున్నాయి. సీజేపీ రూపంలో ఇప్పుడు మన దేశంలో జవాబుదారీతనం కోసం ప్రారంభమైన ఉద్యమం అలా చల్లబడి పోకూడదని కోరుకుందాం.

జాతీయ రాజకీయాలలో బాహుబలిగా ఎదిగి, 2029 ఎన్నికల్లో కూడా మెజారిటీ సాధించి నాలుగో పర్యాయం ప్రధానమంత్రిగా కొనసాగాలని తలపోస్తున్న నరేంద్ర మోదీ ప్రభ మసకబారుతోందా? గతంలో రైతులు నెలల తరబడి ఢిల్లీలో చేపట్టిన ఆందోళనలకు ఏమాత్రం చలించని ప్రధాని మోదీ, నీట్ ప్రశ్నపత్రం లీకేజ్‌పై కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలో జరిగిన ఉద్యమానికి తలొంచారా? ఎన్నికల్లో వరుస విజయాలు సాధించడమే నాయకత్వానికి నిదర్శనం కాదని ప్రధాని మోదీని దృష్టిలో ఉంచుకొనే ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యానించారా? అని ప్రశ్నించుకుంటే 'అవును' అనే సమాధానం వస్తోంది. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఉద్యమంలో నిజానికి లక్షల సంఖ్యలో విద్యార్థులు పాల్గొనలేదు. ఆ ఉద్యమంలో పాల్గొన్న వారి సంఖ్య పది వేలకు మించి ఉండదని ఒక అంచనా. అంతకు మించిన సంఖ్యలో రైతులు చేపట్టిన ఉద్యమానికి ప్రధాని మోదీ ఎందుకు దిగి రాలేదు? అంటే కారణం లేకపోలేదు. రైతు ఉద్యమంలో కేవలం పంజాబ్, హరియాణాకు చెందిన రైతులే ఎక్కువగా పాల్గొన్నారు. వారి ఉద్యమానికి సంఘీభావంగా ఇతర రాష్ట్రాల రైతులు ఉద్యమ బాట పట్టలేదు. విద్యార్థులు చేపట్టిన ఉద్యమం అలా కాదు. జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనల్లో ఎంత మంది పాల్గొన్నారనే దానికంటే... సదరు ఉద్యమానికి మద్దతుగా అనేక రాష్ట్రాలలో, ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో విద్యార్థులు రోడ్డెక్కడం కీలకం! బహుశా ఈ పరిణామం ప్రధాని మోదీ ఒక మెట్టు దిగి వచ్చేలా చేసి ఉంటుంది. జెన్––జీ ఉద్యమాల వల్ల శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లలో ప్రభుత్వాలు మారిపోయాయి. ఇప్పుడా దేశాలలో జెన్––జీ ప్రభావం కనిపిస్తోందా? అంటే అది వేరే విషయం! మన దేశంలో కూడా జెన్––జీ ఉద్యమాలు ప్రభుత్వాలను మార్చగలవా? అంటే ఆ పరిస్థితి లేదనే చెప్పాలి. అయితే... దేశ ప్రజలలో, ముఖ్యంగా యువతలో అశాంతి, అసహనం నెలకొన్న విషయాన్ని జంతర్ మంతర్ ఉద్యమం ప్రస్ఫుటం చేసింది. ఈ కారణంగానే క్షేత్రస్థాయి పరిస్థితులను గమనించిన ప్రధానమంత్రి మోదీ రాజీకి దిగి వచ్చి విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించి ఉంటారు.

**ఊహించని విస్తరణ**

నిజానికి విద్యార్థుల ఉద్యమాన్ని బీజేపీ పెద్దలు ప్రారంభంలో సీరియస్‌గా తీసుకోలేదు. ఫలితంగా ఉద్యమం విస్తరించింది. నరేంద్ర మోదీ వంటి బలమైన నాయకుడు ఇలాంటి ఉద్యమాలకు తలొగ్గుతారని ఎవరూ ఊహించలేదు. అయితే, రాజకీయ పరిశీలకుల అంచనాలకు భిన్నంగా ప్రధాని మోదీ విద్యార్థుల డిమాండ్లకు ఓకే చెప్పారు. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ కూడా మొదటిసారిగా పోరాట స్ఫూర్తిని ప్రదర్శించారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నివాసం వద్ద గంటల తరబడి ఆందోళన చేశారు. చివరికి వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని వ్యాన్‌లలో తరలించవలసి వచ్చింది. ఈ సంఘటనతో రాహుల్ గాంధీలో ఫైటర్ ఉన్నాడన్న భావన రాజకీయ పరిశీలకులలో ఏర్పడింది. రాజకీయ పార్టీలే కాదు–– ఇతర వ్యవస్థలు కూడా కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఉద్యమాన్ని ప్రారంభంలో సీరియస్‌గా తీసుకోలేదు. అయితే, జంతర్ మంతర్ వద్ద చోటుచేసుకున్న పరిణామాల తర్వాత ఆయా వ్యవస్థలు, ఆ వ్యవస్థల్లోని ప్రముఖులు గొంతులు సవరించుకున్నారు. ప్రముఖుల స్వరాలు మారాయి అనే దానికంటే ఆయా వ్యవస్థలు ఉలిక్కిపడ్డాయనడం సబబుగా ఉంటుంది. రాజకీయ పార్టీలు, న్యాయ వ్యవస్థతో పాటు మీడియాపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతున్న దాఖలాలు కొంత కాలంగా కనిపిస్తున్నాయి. తమకు జవాబుదారీతనం కావాలని ఈ దేశ యువత, ముఖ్యంగా విద్యార్థులు కోరుకుంటున్నారని ఆయా వ్యవస్థలు మొదటిసారిగా గుర్తించాయి. రాజ్యాంగ పరమైన రక్షణలో ఉన్న న్యాయ వ్యవస్థ కూడా పరిస్థితి తీవ్రతను గుర్తించాల్సి రావడం ముదావహం. విద్యార్థులు రాళ్లు రువ్వినా ప్రభుత్వం బల ప్రయోగం చేయరాదని సుప్రీం కోర్టు సూచించడం ఇటీవలి కాలంలో యువత సాధించిన విజయంగా పేర్కొనవచ్చు. న్యాయ వ్యవస్థ సైతం దిద్దుబాటు చర్యలు చేపట్టిన నేపథ్యంలో రాజకీయమే శ్వాసగా ఎదిగిన ప్రధానమంత్రి మోదీ మాత్రం పరిస్థితులను ఆకళింపు చేసుకోకుండా ఉంటారా? పరిస్థితులు అనువుగా లేనప్పుడు ఒక అడుగు వెనక్కు తగ్గడం ఓటమిని అంగీకరించడం కాదు. అదొక యుద్ధ నీతి! అందుకే విద్యార్థుల విషయంలో ప్రధాని మోదీ వెనక్కు తగ్గారు. ఈ చర్య ద్వారా తన ప్రభుత్వంపై యువతలో వ్యతిరేకత విస్తరించకుండా కట్టడి ప్రయత్నాలకు ఆయన శ్రీకారం చుట్టారని భావించవచ్చు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజకీయ ప్రత్యర్థులను కట్టడి చేయడంలో విజయం సాధిస్తూ వచ్చిన ప్రధాని మోదీ అదే మార్గంలో యువతను కట్టడి చేయలేమని గుర్తించినట్టున్నారు.

**భిన్న అనుభవం...**

రాజకీయ నాయకులు, ఇతర ప్రముఖులకు అనేక బలహీనతలు ఉంటాయి. ఆ బలహీనతలను ఉపయోగించుకొని వారందరినీ బీజేపీ పెద్దలు కట్టడి చేస్తూ వచ్చారు. ఈ కారణంగానే ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన అనేక గొంతులు మూగబోయాయి. అధికారానికి ఎదురొడ్డి పోరాడలేకపోయాయి. యువత, ముఖ్యంగా విద్యార్థుల పరిస్థితి వేరు. పోరాడితే పోయేది ఏమీ లేదు–– మహా అయితే సంకెళ్లు పోతాయి అన్నట్టుగా యువత ధోరణి ఉంటుంది. బొద్దింకల రూపంలో జరిగిన ఉద్యమంలో అదే కనిపించింది. ప్రభుత్వాలలో నిరంకుశ పోకడలు పొడసూపినప్పుడు ఏదో ఒక రూపంలో ఆందోళనలు పుట్టుకొస్తాయి.

## మెడికో ప్రియాంక మృతి..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాజమహేంద్రవరం ఘటనలో తీవ్రంగా గాయపడిన వైద్య విద్యార్థిని ప్రియాంక మృతిచెందారు. చికిత్స పొందుతూ ఆమె మృతిచెందినట్లు సికింద్రాబాద్ కిమ్స్ వైద్యులు ధ్రువీకరించారు. ఆదివారం మధ్యాహ్నం 3.25 గంటలకు ప్రియాంక తుదిశ్వాస విడిచినట్లు వెల్లడించారు. కిమ్స్‌లో ఉన్న ప్రియాంక మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించనున్నారు. రాజమహేంద్రవరం పోలీసులు, ప్రియాంక తండ్రి వెంకటేశ్ వచ్చిన తర్వాత పోస్టుమార్టం నిర్వహించనున్నారు.

ప్రియాంక స్వస్థలం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఏక్లాస్‌పూర్. ఎంబీబీఎస్ పూర్తిచేసిన ఆమె.. తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాలలో డెర్మటాలజీ విభాగంలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. తల్లిదండ్రులు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ప్రియాంక ఈ నెల 3న రాత్రి రాజమహేంద్రవరం ప్రసాద్ ఆదిత్యమాల్‌లో సినిమా చూసి, సహచర విద్యార్థి ఉమేష్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు.

**మెడికో ప్రియాంక కేసులో కీలక ఆధారాలు సేకరించాం: ఎస్పీ**

రద్దీ కారణంగా వాహనాలు థియేటర్ గేటు వద్ద ఆగగా.. అదే సమయంలో నామవరానికి చెందిన సురవరపు దుష్యంత్, లాలాచెరువుకు చెందిన ఆంద్రూ విలియం జోసెఫ్‌లు మద్యం మత్తులో కారు వేగంగా నడుపుతూ వచ్చి వీరి బైక్‌ను ఢీకొట్టారు. తరువాత మరో రెండుసార్లు బలంగా ఢీకొట్టి.. పైనుంచి కారు వెళ్లడంతో కిందపడిపోయిన ప్రియాంక తలకు తీవ్ర గాయమైంది. ఆమెను స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమించడంతో బుధవారం సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందారు.

**ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర విచారం**

మెడికో ప్రియాంక మృతిపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎంతో భవిష్యత్తు ఉన్న వైద్య విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం కలచివేసిందన్నారు. నిర్లక్ష్యంతో కారు నడిపిన నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూస్తామని చెప్పారు. ఈ మేరకు పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రియాంక కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని సీఎం చెప్పారు.

## బాలినేని కూటమిలో ఉన్నారని మౌనంగా ఉన్నాం: దామచర్ల జనార్దన్ కౌంటర్

మొదటిపేజీ తరువాయి

తనపై బాలినేని విమర్శల నేపథ్యంలో దామచర్ల స్పందిస్తూ మీడియా సమావేశం నిర్వహించి కౌంటర్ ఇచ్చారు.

**'నేనే రాజు.. నేనే మంత్రి' అనే రీతిలో దామచర్ల.. మాజీ మంత్రి బాలినేని విమర్శలు**

"అమావాస్యకు ఓసారి బాలినేని ఒంగోలు వస్తారు. ఆయన కూటమిలో ఉన్నారని మౌనంగా ఉన్నాం. నాపై బాలినేని అనుచరుడు మురళి కరపత్రాలు వేశారు. ఆయనే కరపత్రాలు వేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. బాలినేనిపై కరపత్రాలు ముద్రిస్తే పుస్తకాలు కూడా సరిపోవు. గత ప్రభుత్వంలో మాపై 79 కేసులు పెట్టించారు. బాలినేని పార్టీ మారారు కాబట్టి సరిపోయింది.. లేకుంటే తండ్రీకుమారులను లోపల వేసేవాళ్లం. గత ప్రభుత్వంలో చేసినట్లు రౌడీయిజం చేస్తామంటే కుదరదు. జనసేనను అడ్డుపెట్టుకుని వైకాపా నేతలకు పనిచేస్తున్నారు.

బార్ షాపులు సిండికేట్ చేసి తండ్రీకుమారులు రూ.కోట్లు వసూలు చేశారు. చేసిన అక్రమాలపై ప్రమాణం చేసేందుకు బాలినేని కాణిపాకం వస్తారా? నేను ఎలాంటివాడినో ప్రజలకు తెలుసు కనుకే 34వేల మెజారిటీ ఇచ్చారు.

## స్వర్ణాంధ్ర కోసం సంకల్పం

మొదటిపేజీ తరువాయి

జీవో నెంబరు 3 సమస్యపై ప్రత్యామ్నాయ ఆలోచన చేస్తున్నామని, గిరిజన ప్రాంతాల్లో రూ.250 కోట్లతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నామని తెలిపారు.

**నైపుణ్య శిక్షణ, ఉద్యోగాలు**

గిరిజన యువత కోసం 1.5 లక్షల మందికి నైపుణ్య శిక్షణ అందిస్తామని తెలిపారు. ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షలకు వారిని సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. 19 ఎంఓయూల ద్వారా 60 వేల మందికి లబ్ధి చేకూరుతుందని వివరించారు.

**స్వర్ణాంధ్ర లక్ష్యం**

ఆర్థిక అసమానతలు తగ్గించి అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. గ్రీన్ పాస్‌పోర్ట్ ద్వారా పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. సమాజం కోసం పనిచేయడమే నిజమైన దేశభక్తి అని పేర్కొన్నారు.

**ఉత్పత్తుల పరిశీలన**

కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గిరిజన ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించి మహిళలను అభినందించారు. గిరిజన ఉత్పత్తులకు సరైన బ్రాండింగ్, మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రకాశం బ్యారేజ్ వద్ద గోదావరి జలాలను పరిశీలించిన సీఎం

**విజయవాడ, ఆగస్టు 09**



ప్రకాశం బ్యారేజ్ లో గోదావరి నీటి పరవళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. విజయవాడలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొని తిరిగి వెళుతున్న సమయంలో బ్యారేజ్ పై తన వాహన కాన్వాయ్ నిలిపి, నిండు కుండలా ఉన్న బ్యారేజ్ ను తిలకించారు. గోదావరి నీటితో బ్యారేజ్ ఎంతో ఆహ్లాదంగా కనిపిస్తోందని సీఎం అన్నారు. పట్టిసీమ ద్వారా ఈ సీజన్ లో ఇప్పటివరకు 17.52 టీఎంసీల నీటిని కృష్ణా నదికి తరలించినట్లు అధికారులు వివరించారు.

**డెల్టా పంటలకు నీటి విడుదల**

పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా సమృద్ధిగా గోదావరి జలాలు వస్తున్న నేపథ్యంలో ప్రకాశం బ్యారేజి దిగువన వివిధ కాలువల ద్వారా డెల్టాలోని పంటలకు నీటిని విడుదల చేస్తున్నట్లు సీఎం తెలిపారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువ నుంచి 3,928 క్యూసెక్కులు, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువ నుంచి 3,115 క్యూసెక్కులు, గుంటూరు చానల్ నుంచి 115 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు వివరించారు.

**వర్షాభావంలో జీవధారగా పట్టిసీమ**

డెల్టా నీటి సరఫరా కోసం మొత్తం కాలువలకు 7,158 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఎల్ నినో కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సమయంలో పట్టిసీమ నీరు పంటలకు ఎంతో మేలు చేస్తుందని, రైతులకు జీవం పోస్తోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

**అధికారులకు సీఎం సూచనలు**

సమర్థవంతమైన నీటి నిర్వహణ ద్వారా వర్షాభావ పరిస్థితుల్లోనూ సాగునీటి ఇబ్బందులను అధిగమించేందుకు అన్ని విధాలా శ్రమించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాల వల్ల గోదావరి నది నుంచి ఇప్పటివరకు 521 టీఎంసీల నీరు సముద్రంలో కలిసినట్లు అధికారులు వెల్లడించారు.

# అధికారుల అక్రమం – చోటా కాంట్రాక్టర్ల ఆక్రమణం...!









మొదటిపేజీ తరువాయి

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ ఆగస్టు 9 జనసముద్రం న్యూస్**

పర్సంటేజీలు వస్తున్నాయి అంటే ప్రభుత్వ అధికారులకు వెనక, ముందు తెలియడం లేదు దీంతో చోట మోట కాంట్రాక్టర్లు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధుల తో చేతులు కలపడం అధికారులకు ఆనవాయితీగా మారింది.. ప్రజా అవసరాలను తెరిచి మౌలిక వస్తువులు కల్పించి ప్రజల కోసం పల్లెల్లో చేయవలసిన అభివృద్ధి పనులు అటుకెక్కుతున్నాయి.. రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అనేక ప్రాంతాలలో ప్రభుత్వ నిధులు అత్యంత దుర్వినియోగం మై ప్రజలు పల్లెలకు అభివృద్ధి కి నోచుకోకుండా అడవిని కాసిన వెన్నెల ఈ నిధులు నిట్ట నిలువుగా దుర్వినియోగం అవుతున్నాయి.. దీనికి తోడు కాంట్రాక్టర్లు వివిధ రకాల నిధులను కేటాయింపు చేయించుకుని వాటిని ప్రజల అభివృద్ధి కోసం కాకుండా ఎవరు కంట పడకుండా అక్రమంగా నాసిరకంగా పనులు చేసి చేయకనే అధికారులతో చేతులు కలిపి ఇవ్వవలసిన పర్సంటేజ్ వాటాను అందజేసి పనులు దక్కించుకొని కొంత చేసి కొంత చేయకనే నిధులను మింగేస్తున్నారు.. ఇవే కాకుండా ప్రభుత్వం కేటాయించిన స్థలాలలో రోడ్లు కాలవలు ఇతరత్రా మౌలిక సదుపాయం కలిగిన అభివృద్ధి పనులు చేయాల్సింది పోయి రైతులకు చెందిన రిజిస్ట్రేషన్ భూముల్లో అక్రమంగా వారిని దౌర్జన్యం చేసి పనులు పేరుతో ఆ భూముల ఆక్రమించి ప్రభుత్వ నిధులను దోచుకుంటున్న వైనం రైల్వే కోడూరు మండలంలో అధికమంటే అధికం...

**వివరాల్లోకి వెళితే:-**

రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట గ్రామపంచాయతీ నారాయణ రాజు పోడు గ్రామం నందు 565 –నెం1 లో ముప్పాల శంకర్ రాజు మరియు ముప్పాల వినీషా వర్మ, ముప్పాల నీలమ్మ, చెందిన రైతు రిజిస్ట్రేషన్ పట్టా భూమిలో అక్రమంగా రోడ్లు వేసి ప్రభుత్వ నిధులు దోచుకునేందుకు... పందేటి జనార్దన్ రాజు... (మాజీ వైసీపీ ఎంపీటీసీ) దౌర్జన్యంగా భూమిని దున్ని రోడ్డు ఫార్మేషన్కు ప్రయత్నం చేస్తున్నాడు.. సుమారు 10 లక్షల ప్రభుత్వ నిధులు ప్రజాధనాన్ని దోచుకునేందుకు ఈయన అక్రమ ఆర్భాటాలు, దౌర్జన్యాలు అంతా ఇంతా కాదు.. వీటి పట్ల సరైన శ్రద్ధ పెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించి గతంలో ప్రభుత్వ రోడ్ల ప్రభుత్వానికి చెందిన స్థలాల ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేపడుతున్నామా అన్నది ప్రభుత్వ శాఖల చెందిన మండల అభివృద్ధి అధికారి గాని , ఇంజనీరింగ్ శాఖ అధికారులు గానీ, ఆ మార్గంగా వెళ్లడం లేదు.. కార్యాలయంలో కూర్చొని వేస్ట్ మిషన్స్ తయారుచేసి అక్రమార్కులకు వర్కార్డర్లు ఇచ్చి గ్రామాల్లోనూ పంట పొలాల్లోనూ ప్రజల మధ్య రైతుల మధ్య వివాదాలకు ఆద్యం పోస్తున్నారు... ప్రభుత్వ స్థలంలో పదిమంది ప్రజలకు ఉపయోగపడే విధంగా రోడ్లు వేయాల్సిన అధికారులు వాటిని పరిశీలించకనే అక్రమార్కులు ఇచ్చే కాసులకు... పర్సంటేజీలకు లోనై వారికి పనులు పెట్టి పల్లెల్లో వివాదాలను సృష్టిస్తున్నారు... ప్రజలకు రైతులకు అవసరమైతే ప్రభుత్వ స్థలాలు లేకపోతే ప్రజలకు కనీస అవసరాలు కచ్చితంగా తీర్చాలని ఉద్దేశం ఉంటే పట్టా భూముల్లో గాని.. రైతుల భూముల గాని.. కొనుగోలు చేసి ఆ భూముల్లో రోడ్లు గాని కాలవ పనులు గాని చేపట్టి పదిమంది ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రయత్నం చేసి నిధులు కేటాయించి ప్రజలకు మార్గం చూపడంలో తప్పులేదు.. అయితే అధికారులు అక్రమ నాయకులతో చేతులు కలిపి బారుల్లోనూ.. విలాసవంతమైన నివాసాలలో (అతిథి గృహాల్లో) వీరుతో కలిసి అధికారులు మీలాకత్తై మాతా మంత్రి కలుపుకొని విందు భోజనాలు మధ్యలో సేమించి వీరు చేస్తున్న సొంత కాలు (క్రైపులో కళ్ళు మూసుకుని చేస్తున్న సంతకాలు) ప్రజాధనానికి ప్రభుత్వానికి ప్రజలకు చేస్తున్న కీడు అంతా ఇంతా కాదు.. నిధులను దుర్వినియోగం చేసేందుకు కంకణం కట్టుకుంటున్నారు.. దీన్ని బట్టి చూస్తే కంచే చేను వేసిన చందంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని మండల అభివృద్ధి అధికారి.. ఇంజనీరింగ్ శాఖ అధికారులు తీరు ఉన్నది.. అధికారులు బదిలీ అయినా వారి అక్రమ పనులు మాత్రం వదలలేదు.. ఓ అధికారి నెల రోజుల క్రితం బదిలీ అయితే గత 20 రోజుల క్రితం రైతు పొలంలో అక్రమంగా రోడ్డు వేసేందుకు భూమిని పరిశీలించకుండానే, ఇంటి వద్దనే కూర్చుని కాసులు దండుకుని అక్రమ ఎస్టిమేషన్లు వేసి ఇవ్వడం చూస్తుంటే ఈ అధికారుల పై అధికారుల పర్యవేక్షణ ఏమాత్రం ఉన్నదన్నది ఈ ఎస్టిమేషనే అందజేసిన కాసులే చెబుతుంది.. ఇంత స్థాయిలో అర్జన్సీగా పనులు చేయడం చూస్తుంటే వైసీపీకి చెందిన.. "మాజీ ఎంపీటీసీ పందేటి జనార్ధన్ రాజు.. జడ్పిటిసి ఎంపిటిసిల పదవీకాలం ముగుస్తుండటంతో ఆ నిధులు ఎలాగైనా మింగేయాలి అన్న యోచనతో తన పంచాయతీ గ్రామంలోని ముగ్గర రైతులకు చెందిన పట్టా భూములో ప్రభుత్వం మినహాయింపు ఉన్నట్లుగా దారి వేసేందుకు దౌర్జన్యం చేస్తున్నారు.. దీని పట్ల సంబంధిత అధికారులు భరోసా అండ పర్సంటేజీలకే పనంగా పెట్టారన్న ఆరోపణలు లేకపోలేదు.. ఈ అధికారులు అక్రమార్కులకు అంటగట్టి చేపట్టిన అవినీతి పనులు పట్ల ఇంటలిజెన్సీ.. ఏసీబీ అధికారులు

ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి నిగాలతో నిగ్గ తేల్చి దుర్వినియోగమైన నిధులను పరిశీలన చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.. ఇలా చేస్తే రైల్వే కోడూరు నియోజకవర్గంలో పనులు చేయకనే కొన్ని, గతంలో చేసిన పనుల పైన అధికారులు చోట మోట కాంట్రాక్టర్లు కలిసి మింగిన నిధులు రైల్వే కోడూరు నియోజకవర్గంలో వందల కోటలో ఉండొచ్చన్నది, నియోజకవర్గంలోని ప్రజలు, మేధావులు, చోట మోట మాజీ కాంటాక్ట్ లో గుసగుసలు పడుతూ చెప్పుకోవడం వినికిడి..

# కానిస్టేబుల్ రామకోటికి ఘన వీడ్కోలు

**•టీ--ఎంఆర్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కంద పెద్ద నర్సింహా ఆధ్వర్యంలో సన్మానం**

**కడ్తాల్ న్యూస్ జనసముద్రం (ఆగస్ట్ 9)**

కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన సభావత్ రామకోటి బదిలీపై మహేశ్వరం పోలీస్ స్టేషన్‌కు వెళ్తున్న సందర్భంగా ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా టీ--ఎంఆర్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కంద పెద్ద నర్సింహా రామకోటిని శాలువాతో సన్మానించి, బదిలీ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన కాలంలో రామకోటి విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేవారని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. పోలీసు శాఖలో



బదిలీలు సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమని, కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లోనూ నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

ప్రజలకు సంబంధించిన విషయాల్లో చట్టపరమైన నిబంధనలను పాటిస్తూ, పోలీసు శాఖ ప్రతిష్ఠను కాపాడే విధంగా సేవలందించాలని పలువురు సూచించారు.



రామకోటి సేవలను అభినందిస్తూ ఆయన భవిష్యత్ విధులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దాసర్లపల్లి మాజీ సర్పంచ్ పొలమోని అశోక్, కడ్తాల్ వార్డు సభ్యులు రవి నాయక్, ఎస్టీ నాయకులు దేవుల నాయక్ తదితరులు పాల్గొని కానిస్టేబుల్ రామకోటిని సన్మానించారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**•బిర్సా ముండా, కొమరం భీమ్ ఆశయాల స్ఫూర్తితో "జల్.. జంగల్.. జమీన్" నినాదాలు**

**కడ్తాల్ న్యూస్ జనసముద్రం (ఆగస్ట్ 9)**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కడ్తాల్ మండలంలో తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కడ్తాల్ గ్రామ పంచాయతీ 4వ వార్డు సభ్యులు ఎర్రోళ్ల రాఘవేందర్ ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన బిర్సా ముండా, కొమరం భీమ్ ఆశయాలను స్మరించుకున్నారు. "జల్.. జంగల్.. జమీన్" నినాదాలతో ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, జల--అడవి--భూమిపై హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



ఆదివాసీ సమాజ అభ్యున్నతికి యువత ఐక్యంగా ముందుకు సాగాలని, ఆదివాసీ నాయకుల పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు సిలివేరు మాధవులు, నల్లబోతుల కృష్ణ, ఉడతల రమేష్, మోర్గాల కిరణ్, కుడుముల శ్రీశైలం, బొమ్మరసి



మహేష్, నల్లబోతుల మహేష్, శివ, చింటూ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాల్వపల్లి గ్రామంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు

**జన సముద్రం న్యూస్ తాడ్వాయి ఆగస్టు 9**

దుబాసి సుధాకర్

గ్రామ సర్పంచ్ అధ్యక్షన కోరగట్ల సృజన వెంకన్న ఆధ్వర్యంలో బిర్సా ముండా, కొమరం భీమ్ ఆశయాల స్ఫూర్తితో "జల్.. జంగల్.. జమీన్" నినాదాలుప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జి. ఓ. నెంబర్.3 ను వెంటనే అమలు చేయాలని 1/70 చట్టాన్ని వెంటనే అమలు చేయాలని షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ హక్కులు కాపాడుకోవాలి రాజ్యాంగం లో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో నిబంధనలు అమలు చేయాలని రాజ్యాంగం లో 342 నిబంధన ప్రకారం ఆర్టికల్ 19 (ఇ) ఏజెన్సీ సర్టిఫికెట్స్ ఇవ్వాలి అన్ని రెవిన్యూ అధికారులు వెంటనే ఇవ్వాలి పురస్కరించుకొని తాడ్వాయి మండలంలో కాల్వపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన బిర్సా ముండా, కొమరం భీమ్ ఆశయాలను స్మరించుకున్నారు.



"జల్.. జంగల్.. జమీన్" నినాదాలతో ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, జల్--అడవి--భూమిపై హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఆదివాసీ సమాజ అభ్యున్నతికి యువత ఐక్యంగా ముందుకు సాగాలని, ఆదివాసీ నాయకుల పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాలని ఈ సందర్భంగా కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట అధ్యక్షుడు కొప్పుల రవి ఆశ్రమ పాఠశాల ప్రినిపాల్ ఈసం నర్సయ్య ఉప సర్పంచ్ సిద్ధ బోయిన కార్తిక్ ఆదివాసీ సేన ములుగు జిల్లా కన్వీనర్ ఆలం శ్రీను తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల జగన్ కుడుముల రంజిత్ సగలం లవకుమార్ విగ్రహ ప్రతిష్టాత్మక కమిటీ అధ్యక్షుడు కొప్పుల శ్యామ్ కుడుముల రాజు వార్డు మెంబర్ లు కోరగట్ల సాయికిరణ్ సిద్దబోయిన సాయికిరణ్ కొప్పుల కార్తిక్ కళ్యాణి కళా బృందం మధు గ్రామ పెద్దలు బడే సతీష్ కుడుముల రమేష్ కొప్పుల కృష్ణారావు సిద్దబోయిన శ్రీనివాస్ వెంకయ్య మహిళా సంఘాలు కొప్పుల లక్ష్మీ సిద్ధ బోయిన సారాలక్మి నీలమ్మ సుజాత శంకరమ్మ లు తదితరులు పాల్గొన్నవారు

## ఏకాదశి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ.. మరియు స్వామి వారికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ

**జనసముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా :ఆగస్టు09ఆదివారం**

(భానువాసరే ఆషాడ మాసం శుక్ల పక్షం ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి
ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం
సూర్య భగవానుని విశిష్టత :
ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినం
ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.
తదియ
పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి



దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు
యిట్టి కార్యక్రమములో
ఫౌండర్ ఉఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వర్కింగ్



ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, సహాయ కోశాధికారి గోపి-స్వాతి,భారతాల రాజసాగర్, వేముల రాజేష్,సత్యనారాయణ, ప్రవీణ్, హాసిని,యమున, రత్నాకర్, రోషిని, హాసిని, ప్రవీణ్ కుమార్, హాసిని, మండలోజు నాగభూషణం,అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన శ్రీరామ కథా ప్రవచన సప్తహం

**జన సముద్రం న్యూస్, కోహెడ ఆగస్ట్ 9: (కోహెడ ప్రసాదరావు)**

చిత్రకూట మహా క్షేత్రంలో శ్రీరామ కథా ప్రవచనం సప్తహం కార్యక్రమం శ్రీరామ కళ్యాణముతో ఆదివారం ముగిసింది. ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు లోని అత్యంత పవిత్రమైన చిత్రకూట మహా క్షేత్రంలో ఈనెల మూడవ తేదీ నుండి ప్రారంభమైన శ్రీరామ కథా ప్రవచన సప్తాహం చివరి రోజైన ఆదివారం నాడు శ్రీరామ కళ్యాణోత్సవంతో వైభవంగాను ఘనంగానం నిర్వహించారు. మంథని పట్టణానికి చెందిన గట్టు గీతా ఆధ్వర్యంలో తెలంగాణలోని హైదరాబాద్, కరీంనగర్, మంథని ధర్మపురి, కొరుట్ల తదితర ప్రాంతాల నుండి చెందిన యాత్రికులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.



కరీంనగర్ పట్టణానికి చెందిన బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ శ్రీరామ కథా ప్రవచనం గావించారు. ఏడు రోజులపాటు అత్యంత భక్తి పారవశ్యముతో కొనసాగిన ఈ ప్రవచనం యాత్రికులను విశేషంగా ఆకట్టుకున్నది. వాల్మీకి రామాయణంలో శ్రీరామచంద్రుడు ఈ ప్రాంతంలో విడిది చేసినట్లు చెప్పబడింది. వాల్మీకి రామాయణం లోని వివిధ ఘట్టాలను ప్రవచకులు



సోదాహరణలతో వివరించిన తీరుతో భక్తుల తన్మయిలయ్యారు. సప్తాహకార్యక్రమం ముగిసిన తర్వాత శ్రీరామచంద్రుల కళ్యాణాన్ని కనుల విందుగా నిర్వహించారు. అలాగే ఏడు రోజులపాటు ప్రవచనం తో పాటు భజనలు భక్తి పాటలతో ఈ ప్రాంతం శ్రీరామ నామస్మరణతో మారు మ్రోగింది. ఈ కార్యక్రమానికి హాజరైన యాత్రకులకు చక్కటి భోజన,వసతి సౌకర్యాలను గట్టు గీతా దంపతుల కల్పించారు.

# మెట్‌పల్లి నూతన కాంగ్రెస్ కార్యవర్గానికి ఘన సన్మానం



**మెట్‌పల్లి, జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

మెట్‌పల్లి నూతన కాంగ్రెస్ కార్యవర్గానికి ఘన సన్మానం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, మార్గం కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు నెవూరి లక్ష్మణ్ లను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో లిమెట్‌పల్లి పట్టణ అధ్యక్షులు రైసుద్దీన్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, జిల్లా జనరల్ సెక్రటరీ బర్ల సూరి, కౌన్సిలర్లు ముకీమ్, నరేష్, కో-ఆప్షన్ సభ్యులు పన్నా మాధవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్, 6వ వార్డు ఇన్‌చార్జ్ బుర్ర మహేందర్‌లితో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నూతన కార్యవర్గం సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

# నేరేడ్‌మెట్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు

**మహంకాళి ఆలయాన్ని దర్శించుకున్న విలేకర్ వెంకటరమణ దంపతులు**

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 10**



నేరేడ్‌మెట్: వాజ్‌పేయి నగర్‌లో జరుగుతున్న బోనాల ఉత్సవాల్లో భాగంగా మహంకాళి అమ్మవారి ఆలయాన్ని విలేకర్ వెంకటరమణ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఆలయ కార్యక్రమాలు చూసుకునే కుమ్మరి ఎల్లయ్య, సత్యమ్మ దంపతులు విలేకర్ వెంకటరమణ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు.



అనంతరం సఫిల్‌గూడ కట్ట మైసమ్మ ఆలయాన్ని కూడా వెంకటరమణ దంపతులు దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల పండుగను పురస్కరించుకుని ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# వైసీపీ నేత హత్య కేసులో లొంగిపోయిన ముగ్గురు నిందితులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, రెంటచింతల మండలం, ఆగష్టు 9;**

రాజకీయ సంచలనం సృష్టించిన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలం లోని రెంటాల గ్రామానికి చెందిన వైసీపీ నేత నవులూరి చెన్నారెడ్డి హత్య కేసు దర్యాప్తును ప్రత్యేక పోలీసు బృందాలు వేగవంతం చేశాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడైన అదే గ్రామానికి చెందిన జక్కిరెడ్డి జ్యోతిరెడ్డి ని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేయగా, మరో ముగ్గురు నిందితులు పోలీసులు ఎదుట లొంగిపోయారు. చెన్నారెడ్డి హత్యకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు.



హత్యకు గురైన వైసీపీ నేత నవులూరి చెన్నారెడ్డి.

# శ్రీశైలానికి తగ్గిన వరద.. కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి!



శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం గణనీయంగా తగ్గింది. ప్రస్తుతం ఇన్‌ఫ్లో 36,233 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 38,369 క్యూసెక్కులుగా నమోదైంది.

జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 878.10 అడుగుల వద్ద ఉంది. పూర్తిస్థాయి నిల్వ 215.807 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 178.740 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి యథావిధిగా కొనసాగుతోంది.

# గిరిజన బిడ్డలందరూ విద్యలో రాణించాలని పిలుపు










- గిరిజన సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి
- ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి
- ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

**నెల్లూరు, ఆగస్టు 9: జనసముద్రం జిల్లా ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ హక్కులు, అవకాశాల వల్లే తాను గిరిజన మహిళగా నగర మేయర్‌గా ఉన్నానని నెల్లూరు నగర మేయర్ దేవరకొండ సుజాత అన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నెల్లూరు నగరంలోని బీవీ నగర్ లో గల గిరిజన భవన్‌లో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నగర మేయర్ దేవరకొండ సుజాత, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి, ఐటీడీఏ పీఓ సుజాత, గిరిజన సంఘాల నాయకులు, గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మేయర్ దేవరకొండ సుజాత మాట్లాడుతూ, తాను కూడా గిరిజన మహిళనేనని, గిరిజనుల సమస్యలను తాను అర్థం చేసుకోగలనని అన్నారు. ఆధార్ కార్డు తదితర సమస్యల కోసం గిరిజనులు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అభివృద్ధికి సంబంధించి ఏ సమస్య ఉన్నా తనకు తెలియజేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. గిరిజనులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, తన పరిధిలో లేని సమస్యలను మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పేదరికాన్ని అధిగమించాలంటే విద్యే ప్రధాన మార్గమని మేయర్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని, ప్రభుత్వ పాఠశాలలు కూడా ఎంతో అభివృద్ధి చెందాయని తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్య ద్వారా గిరిజన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలో గౌరవంగా జీవించాలని ఆకాంక్షించారు.

ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పేదలు, గిరిజనుల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సమాజంలో చిట్టచివరి స్థానంలో ఉన్న గిరిజనులకు చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సేవాభావంతో పనిచేయాలని సూచించారు.

గిరిజనుల జీవనోపాధికి గతంలో మత్స్యశాఖ ద్వారా చెరువుల్లో చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని తిరిగి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో గిరిజనుల అభ్యున్నతికి ఏర్పాటు చేసిన సొసైటీలను తిరిగి బలోపేతం చేయాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో విద్యాశాతం పెరగాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని తెలిపారు.

గిరిజన సంఘాలన్నీ విడివిడిగా కాకుండా ఒక జేఏసీగా ఏర్పడి ప్రతి 15 రోజులకు లేదా నెలకు ఒకసారి సమావేశమై సమస్యలపై ఉమ్మడిగా కృషి చేయాలని సన్నపరెడ్డి సురేష్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఉన్నతాధికారులను కలిసి జూనియర్ కాలేజీలు, విద్యా, మౌలిక వసతులు సాధించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కొండ ప్రాంత గిరిజనులతో సమానంగా మైదాన ప్రాంత గిరిజనులకు కూడా న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. మైదాన ప్రాంత గిరిజనులకు ఐటీడీఏ నిధులు తగిన స్థాయిలో అందేలా చూడాలని కోరారు. భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన జరిగే సమయంలో మైదాన ప్రాంతాల నుంచి గిరిజన ఎమ్మెల్యే స్థానాలు పెరిగే అవకాశం ఉందని, అందుకు గిరిజనులు రాజకీయంగా సిద్ధంగా ఉండాలని అన్నారు. గిరిజనుల హక్కులు, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ఒక సోదరుడిగా, భాగస్వామిగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## మాజీ ఎమ్మెల్యే సిద్ధయ్య యాదవ్ మృతి పట్ల జైపాల్ యాదవ్ గారు సంతాపం తెలియజేశారు

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు 9**



జనగామ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ సిద్ధయ్య యాదవ్ గారు ఈరోజు ఉదయం ఆకస్మికంగా గుండెపోటుకు గురై తుదిశ్వాస విడిచారు. వారి అకాల మరణం పట్ల కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు, బి.ఆర్.ఎస్. పార్టీ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ గౌరవనీయులు శ్రీ జైపాల్ యాదవ్ గారు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.

సిద్ధయ్య యాదవ్ గారి పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించిన జైపాల్ యాదవ్ గారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ప్రజా జీవితంలో సిద్ధయ్య యాదవ్ గారు అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన అకాల మరణం పార్టీకి, ప్రజలకు తీరని లోటని జైపాల్ యాదవ్ గారు పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు భగవంతుడు ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా టిఆర్ఎస్ నేత మే రెడీ రవి శుభాకాంక్షలు తెలిపారు

**జనసముద్రం ప్రతినిధి జడల గంగాధర్ 9**



నందిపేట్ మండల్ ఉమ్మెడ గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా టిఆర్ఎస్ నేత మేరటి రవి శుభాకాంక్షలు తెలిపారు వారు మాట్లాడుతూ అడవిలో మమేకమై జీవిస్తూ ప్రకృతి పర్యావరణ పరిరక్షణలో ఆదివాసి సమాజం అందిస్తున్న సేవలు కొనియాడారు ఆదివాసి సమాజం తరతరాలుగా ప్రకృతిని తమ జీవన విధానంలో భాగంగా చేసుకొని అడవులు జన వనరులు భూమిని కాపాడుతూ వస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మేరడి రవి అశోక్ మురళి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## కీసరలో ఆశాడమాస బోనాల సంబురాలు...

**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ.**



మేడ్చల్ జిల్లా, కీసర గ్రామంలో ఆశాడమాస బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కీసర గ్రామ పెద్ద గౌడ్ ఈ సారి వంతు మాజీ కోప్షన్ మెంబెర్ చిత్తార్ల చిన్న రమేష్ గౌడ్ కావడంతో ప్రతీ అమ్మవార్ల గుడికి గటము సమర్పించడం జరిగింది. తరువాత మీడియా తో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతీ కుటుంబం సుఖసంతోషాలతో ఆయురారోగ్యలతో ఉండాలని కోరుకున్నారు. గుడి పెద్దలు మర్యాదపూర్వకంగా చిత్తార్ల చిన్న రమేష్ గౌడ్ ను సన్మానించడం జరిగింది.

# సర్వేపల్లి కాలువకట్ట నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: మంత్రి నారాయణ

- సర్వేపల్లి కాలువకట్టపై పర్యటించిన మంత్రి నారాయణ
- మూడు కిలోమీటర్లపాటు మూడు గంటలు సాగిన పర్యటన
- అధికారయంత్రాంగంతో కలిసి నిర్వాసితుల సమస్యలు అడిగి తెలుసుకొంటూ ముందుకు సాగిన మంత్రి.
- సమస్యల పరిష్కారానికి స్వయంగా తరలివచ్చిన మంత్రికి అడుగడుగు నీరాజనాలు పలికిన పేద జనం.
- మంగళ హారతులతో స్వాగతం పలికిన స్థానిక మహిళలు.
- సర్వేపల్లి కాలువకట్టపై సర్వే చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి.
- తమ సమస్యకు పరిష్కారంతో పాటు కల సాకారం కానుండడంతో హర్షం వ్యక్తం చేసిన నిర్వాసితులు.

**నెల్లూరు, ఆగస్టు 9, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**





నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని సర్వేపల్లి కాలువకట్టపై నివసిస్తున్న నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. దాదాపు 60 ఏళ్లుగా అక్కడ నివసిస్తున్న కుటుంబాల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు మూడు కిలోమీటర్ల మేర రెండు గంటలపాటు కాలినడకన పర్యటించిన మంత్రి, నిబంధనల ప్రకారం అవకాశం ఉంటే శాశ్వత పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

సర్వేపల్లి కాలువకట్టపై నివసిస్తున్న నిర్వాసితుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు మంత్రి నారాయణ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. దాదాపు మూడు కిలోమీటర్ల మేర రెండు గంటలపాటు కాలినడకన సాగిన ఈ పర్యటనలో అధికార యంత్రాంగంతో కలిసి ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి రాకతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా, పలుచోట్ల ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికి తమ సమస్యల పరిష్కారం కోసం స్వయంగా వచ్చిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, సర్వేపల్లి కాలువకట్టపై దాదాపు 60 ఏళ్లుగా అనేక కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, వారు చాలా కాలంగా శాశ్వత పట్టాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చినట్లుగా కేవలం పొజిషన్ సర్టిఫికెట్లు తమకు అవసరం లేదని, భగత్‌సింగ్ కాలనీలో ఇచ్చిన తరహాలో శాశ్వత పట్టాలే కావాలని స్థానికులు కోరుతున్నారని తెలిపారు.

తాను ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం సమగ్ర సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించానని మంత్రి చెప్పారు. సర్వే నివేదిక, నిబంధనలను పరిశీలించి అవకాశం ఉంటే అర్హులైన ప్రతి కుటుంబానికి శాశ్వత పట్టాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల మధ్య సమన్వయం ఏర్పాటుచేసి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. సర్వే ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రి హామీతో నిర్వాసితులు ఆనందం వ్యక్తం చేస్తూ, దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తమ కల నెరవేరుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో నెల్లూరు నగర మేయర్ సుజాత,కమిషనర్ నందన్, ఎంఆర్ఓ వెంకటలక్ష్మి,డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అనూరాధ, మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి,స్థానిక టీడీపీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కీసరలో ఆశాడమాస బోనాల సంబురాలు..





**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**

మేడ్చల్ జిల్లా, కీసర గ్రామంలో ఆశాడమాస బోనాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణలో సంస్కృతి, సంప్రదాయాలతో ప్రతీ కుటుంబం బోనాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్బంగా కీసర గ్రామంలో ఉన్న ప్రజలందరూ అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించి, అమ్మవార్లను దర్శించుకొని కుటుంబంలో ఉన్న ప్రతీ ఒక్కరు ఆయురారోగ్యలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు కోరుకున్నారు.

## ఘనంగా జరిగిన సూపర్ స్టార్ మహేష్ బాబు 51వ జన్మదిన వేడుకలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఆగష్టు 9;**




మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి పట్టణంలో సూపర్ స్టార్ మహేష్ బాబు 51వ జన్మదిన వేడుకలను కారంపూడి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ 10 కేజీల కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ సూపర్ స్టార్ మహేష్ బాబు 5000 కు పైగా ఉచిత గుండె ఆపరేషన్ చేపించిన ఘనత మహేష్ బాబుది అని, పేదలను అన్ని విధాలుగా ఆదుకుంటున్న వ్యక్తి మహేష్ బాబు అని, వారు చేసిన పనులను ప్రజలకు తెలియజేస్తూ కొనియాడారు. అనంతరం మహేష్ బాబు అభిమానులకు ప్రజలకు స్వీట్స్ మరియు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కారంపూడి కృష్ణా మహేష్ బాబు మండల అధ్యక్షులు గణిత అమరయ్య, బొంకురి నాగేశ్వరరావు, శంకరయ్య, నన్నేసా, సూరజ్ ,సంగిరెడ్డి బాలకృష్ణ,జక్క నరసింహారావు, కటికల శ్రీనివాసరావు, సమీర్, పిట్టల వెంకయ్య, లింగయ్య, వెంకటేష్ ,పేరయ్య, మల్లికార్జున, రాఘవ, శ్రీను, దుర్గారావు, జానీ కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వంజరి సంఘం ఆధ్వర్యంలో అంగారంగా వైభవంగా బోనాల పండుగ శోభయాత్ర

**జగిత్యాల టౌన్, ఆగస్టు 9 (జన సముద్రం):**





జగిత్యాల పట్టణంలోని వంజరి సంఘం ఆధ్వర్యంలో 48వ వార్డు కౌన్సిలర్ కొండ అరుణలక్ష్మణ్ దంపతుల సమక్షంలో అచ్చుబండ పోచమ్మ తల్లికి బోనాల పండుగ శోభయాత్ర అంగారంగా వైభవంగా కొనసాగింది. మహిళల కోళాటాల నృత్యాలు పోతరాజుల ఈరగోళల మోతలు డప్పుల చప్పుల్లతో మార్మోగింది. అనంతరం అమ్మవారికి పసుపు కుంకుమలు కోబ్బరికాయలు బోనాల నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రాణ సామానులైన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నా మనవి..

09 తారీకు అనగా ఆదివారం రోజున ములుగు జిల్లా లో నూతనంగా ఎన్నిక కాబడిన అన్ని మండలాల అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుల సూచనల మేరకు నూతన మండల బాడీ కమిటీ లు, అదేవిధంగా అన్ని గ్రామల సీనియర్ నాయకుల సమన్వయము తో అన్ని గ్రామల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుల నియామకం అతి త్వరగా నియమించాల్సిందిగా నూతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ అధ్యక్షులకు కోరుకుంటూ..

# మూడవ తరగతి చదువు తున్నప్పటికే 10 వేల మొక్కలు పంపిణీ చేశాడు.

**మహబూబాబాద్ జిల్లా వార్తా లోకం ప్రతినిధి రాపోలు శ్రీనివాస్**

మహబూబాబాద్ జిల్లా(ఆగస్టు 9)కేంద్రం లో ఇందిరా నగర్ 24 వార్డుకు చెందిన దైద హర్షిత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఈ విద్యార్థి తన చిన్న వయస్సులోనే పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. చిన్న వయసులో ఈ ఆలోచన రావడానికి కారణం తన తండ్రి దైద వెంకన్న ప్రకృతి ప్రేమికుడు కావడం వలన తండ్రిని చూసి హర్షిత్ కూడా ప్రకృతిని కాపాడాలని ఒక దృఢ శంకల్పంతో తండ్రి సహకారంతో వారి ఇంటికి వచ్చిన వారికి మొక్కలు పంపిణి చేసేవాడు.అలాగే కాలి సమయంలో తన తండ్రి తో కలసి మొక్కలు నాటేవాడు.3వ తరగతి చదువుతున్నప్పటికే పది వేల మొక్కలు పంపిణి చేశాడు. ఇతని సేవలను గుర్తించి చైల్డ్ లైన్ జిల్లా అధికారులు ఇతనికి జిల్లా చైల్డ్ లైన్ అవార్డు ఇచ్చారు. ఒక అధికారి వ్యక్తి గతంగా కొంత పారితోషికం కూడా ఇచ్చారు. ఈ అవార్డు చైల్డ్ లైన్ జిల్లా అధికారి నాగమణి.డీస్పీ నగేష్ చేతుల మీదగా అందుకున్నారు.ఇప్పుడు 9వ తరగతి చదువు తున్నాడు.



హర్షిత్ పర్యావరణం తో పాటు తన నైపుణ్యంతో స్టడీ లైటుని. పడవలు. జేసీబీ. విమానం. రైతు నాగలి. తుపాకీ. ఫ్యాను ఇలా ఎన్నో తయారు చేసినవి పత్రికలల్లో భలే బాల సైంటిస్ట్ అని కూడా వార్తలు రాశారు.వీటితో పాటు



అంబేద్కర్ పాత్ర. నాగలి పట్టుకొని రైతు నాగలి పాత్ర మంచి పేరు తో పాటు అందరి మన్నలు పొందాడు.ఈ వార్త కూడా న్యూస్ లో వచ్చింది.హర్షిత్ ఇప్పుటి వరకు 30 వేల మొక్కలు పంపిణి చేశాడు. ఎస్పీ. మున్సిపల్ కమీషనర్. వన్య ప్రాణి సంరక్షణ రాష్ట్ర కమిటీ సభ్యుడు భానోత్ రవి కుమార్.ఎమ్మెల్యే మురళి నాయక్. ఆర్ డి ఓ తో కలసి స్కూల్స్.రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాడు.ఇతను చేసిన సేవలను గుర్తించిన ఒక స్వచ్ఛంద సేవా సంస్థ హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమం లో హర్షిత్ కు హై కోర్టు జడ్జి. జబ్బర్దస్తీ శేషు చేతుల మీదగా పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు ఇచ్చారు.

# పదే పదే తప్పుడు ప్రచారాలతో మెగా డీఎస్సీ పై బురద చల్లేందుకు వైసిపి నేతలు రోజుకో డ్రామాను రోడ్లపై ప్రదర్శిస్తున్నారు.

- **అక్టోబర్ నెలలో మరో మారు డీఎస్సీ నిర్వహించేందుకు నారా లోకేష్ సిద్ధమవుతుండడంతో జగన్ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.**
- **పదవ తరగతిలో ప్రశ్నాపత్రాలను కాపీ చేసి దొరికిపోయిన జగన్ నేడు క్రాక్రోచ్ ఉద్యమాన్ని కాపీ చేయబోయి అభాసుపాలు అయ్యారు.**
- **రెండేళ్లలో 23 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించడంతోపాటు 24 లక్షల ఉద్యోగాలను కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది.**
- **బీద రవిచంద్ర, శాసనమండలి సభ్యులు, టీడీపీ జిల్లా అధ్యక్షులు.**

**నెల్లూరు, ఆగస్టు 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు మెగా డీఎస్సీ పై ఇప్పటికే ప్రభుత్వ అధికారులు మూడుసార్లు వివరణ ఇచ్చారు. డీఎస్సీ అభ్యర్థుల మెరిట్, ఎంపిక జాబితాను ప్రభుత్వం వెబ్సైట్లో అందరికీ అందుబాటులో ఉంచింది.

వైసిపి నేతలు పదే పదే ప్రచారం చేస్తున్న అవాస్తవాలపై వివరణలతో కూడిన ఖండనలను ప్రభుత్వ అధికారులు ఇప్పటికే పలుమార్లు ఇచ్చారు. ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే సమాధానం చెప్పేందుకు వారు సిద్ధంగా ఉన్నారు.

టెట్ వ్రాయకపోయినా క్రీడాకోటాలో ఉద్యోగాలు ఇచ్చామని వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం. క్రీడా సర్టిఫికెట్లను రాష్ట్ర కమిటీ పరిశీలించింది, వాటిని జారీ



చేసిన అసోసియేషన్, ఫెడరేషన్, యూనివర్సిటీల నుంచి ధ్రువీకరణ పొందింది.

మెగా డీఎస్సీ లో మెరిట్ ప్రకారం ఉద్యోగాలు ఇచ్చాం, వర్టికల్, హారి జాంటల్ రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేశాం. కొందరు అభ్యర్థులకు మెరిట్ ఉన్నప్పటికీ హారిజాంటల్ రిజర్వేషన్ కారణంగా ఇతర అభ్యర్థులకు ఉద్యోగాలు లభించాయి. అధికారులు ఈ విషయంపై అభ్యర్థులకు అవగాహన కల్పించారు.

గుడ్డ కాల్చి మొహాన వేస్తాం, బురద చల్లేస్తాం,అన్న రీతిలో వైసిపి నేతల వ్యవహార శైలి ఉంది. ఒక అబద్దాన్ని పదే పదే చెప్పి, తమవారితో చెప్పించి నిజం చేయాలని జగన్ ప్రయత్నం చేస్తున్నారు.

పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు కాక్రోచ్ ఉద్యమాన్ని కాపీ చేయాలని ప్రయత్నించి జగన్ నవ్వుల పాలు అవుతున్నారు. పదవ తరగతిలో ప్రశ్నాపత్రాలను కాపీ చేసిన జగన్ నేడు కాక్రోచ్ ఉద్యమాన్ని కాపీ చేస్తున్నారు.

కొత్త డీఎస్సీలు ప్రకటించాలని, ఉద్యోగాల సంఖ్య పెంచాలని కోరుతూ నిరాహార దీక్షలు చేపట్టడం సాధారణమే,కానీ డిఎస్సి అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేసేందుకు, భవిష్యత్తులో డీఎస్సీలు రాకుండా అడ్డుకునేందుకు నిరాహార దీక్షలు చేయడం తొలిసారి చూస్తున్నాం.

మెగా డిఎస్సీ ద్వారా రికార్డు స్థాయిలో 15941 టీచర్ పోస్టుల భర్తీతో నిరుద్యోగుల కలలను నిజం చేసిన నారా లోకేష్ అక్టోబర్ నెలలో మరో మారు డీఎస్సీ నిర్వహించేందుకు సిద్ధమవుతుండడంతో జగన్ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.

20 లక్షల ఉద్యోగాల కల్పన కోసం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం రెండేళ్లలో 23 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించడంతోపాటు 24 లక్షల ఉద్యోగాలను కల్పించేందుకు ఒప్పందాలు(మీఖ) చేసుకుంది.

మెగా డీఎస్సీ ద్వారా 15941 టీచర్ పోస్టులను మరియు 6100 కానిస్టేబుల్, 411 సబ్ ఇన్స్పెక్టర్ పోస్టులను కూటమి ప్రభుత్వం భర్తీ చేసింది. 2026 ఉగాది నాడు 10 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కి జాబ్ కేలండర్ ను విడుదల చేసింది. గ్రూప్ 1,2 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది.

స్కిల్ డెవలప్మెంట్, జాబ్ మేళాలు నిర్వహించి 92,149 ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం భర్తీ చేసింది. 3619 కాంట్రాక్టు లెక్చరర్స్ సేవలను పునరుద్దరించింది.

ఎం ఎస్ ఎం ఈ ద్వారా 248906 ఉపాధి అవకాశాలను, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 64035 ఉద్యోగాలను, ఐటీ ఎలక్ట్రానిక్ రంగంలో 13866 ఉద్యోగాలను, పర్యాటక రంగంలో 5028 ఉద్యోగాలను కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో 729 నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసింది కూటమి ప్రభుత్వం.

2.3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం గ్రామ, సచివాలయం ఉద్యోగాలతో సరి పెట్టారు. వాలంటీర్ల పేరిట ఉద్యోగాల్ని సృష్టించి 5 వేల రూపాయల జీతంను ముష్టిగా వేసి ఉన్నత విద్యావంతుల్ని సైతం అప్రయోజకులుగా మార్చింది.

గ్రాడ్యుయేట్స్ లో 24% నిరుద్యోగంతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత వైసిపి ప్రభుత్వం దే. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక లో ఇది బట్టబయలు అయింది. వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగాలు వస్తాయన్న నమ్మకం లేక రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఎన్ ఆర్ సి నివేదిక తెలిపింది.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐబీఎం, హెచ్ ఎస్ బి సి వంటి సంస్థలు, అమర్ రాజా వంటి కంపెనీలు బలవంతంగా గెంటివేయబడ్డాయి. యువత పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోయారు. గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యం వంటివి విచ్చలవిడిగా అందుబాటులో ఉండడంతో యువత భవిష్యత్తు ప్రశ్నర్థకమైంది.

# గూడూరు లో ఘోరం.

- **చిన్న వాగ్వివాదానికి దాడి,గొంతు కోసి హత్య చేసేందుకు ప్రయత్నం,తృటిలో తప్పిన ప్రాణాపాయం.**
- **దాడి చేసి తిరిగి ఇళ్ళు వదిలి వెళ్ళిపోవాలి అంటూ బాధితుల్ని బెదిరిస్తున్న అక్యూస్డ్.**
- **పోలీసులు న్యాయం చేయాలని కోరుతున్న బాధితులు.**
- **బాధితులు తెలిపిన వివరాలు మేరకు.**

**నెల్లూరు, ఆగస్టు 9, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**





నెల్లూరు జిల్లా గూడూరు పట్టణం లోని పూలతోట ప్రాంతం లో నివాసం ఉండే ఖాసిం అనే యువకుడు కుటుంబంతో కలిసి జీవిస్తున్నాడు.. అదే ప్రాంతం లో రాయుడు అనే వ్యక్తి జీవిస్తున్నారు,,ఆటో కి వైర్లు తగులుతాయి కొంచెం చూసి పక్కకు వెళ్ళండి అని ఖాసీం రాయుడు తో అన్నట్లు గతం లో వున్న విబేధాలు దృష్టిలో పెట్టుకుని రాయుడు అతని భార్య ఖాసీం తో వాగ్వివాదానికి దిగి ఆపై దాడిచేసినట్టు ఇంతలో రాయుడు టెస్టర్ తో ఖాసీం గొంతులో పొడిచి చంపేందుకు ప్రయత్నం చేసినట్టు ఖాసీం పక్కకు తప్పుకోవడం తో గొంతు పై భాగం గాయమైనట్టు లేకుంటే టెస్టర్ గొంతులో దిగి ఖాసీం ప్రాణాలు పోయే పరిస్థితి ఉండేదని,గాయపడిన బాధితుడు గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఉండగా రాయుడు మరికొంత మంది ఖాసీం ఇంటివద్దకు వెళ్లి ఇక్కడ నుండి ఇల్లు ఖాళీ చేయాలని లేకుంటే చంపేస్తాం అని బెదిరిస్తున్నట్టు బాధితులు ఖాసీం తెలుపుతున్నాడు. పోలీసులే తమను రాయుడు భారినుండి కాపాడాలని కోరుతున్నారు.

# వైఎస్ఆర్సిపివి దొంగ దీక్షలు. రూప్ కుమార్ యాదవ్

- **డిఎస్సి నిరసనల్లో గోవింద నామాల అపహాస్యం.. మండిపడ్డ డిప్యూటీ మేయర్**
- **నిరుద్యోగుల పేరుతో వైఎస్సార్సీపీ రాజకీయ డ్రామాలు**
- **జింజీ విద్యార్థులతో ఫేక్ దీక్షలు చేయిస్తారా?వైఎస్సార్సీపీ ై ధ్వజం**
- **భగవంతుడితో ఆడుకుంటే బుద్ధి చెప్తారు.. వైఎస్సార్సీపీకి వార్నింగ్**
- **16,347 ఉద్యోగాలిస్తే ఓర్వలేకపోతున్నారు: డిప్యూటీ మేయర్ ఫైర్**
- **వైఎస్సార్సీపీకి స్థానిక ఎన్నికల్లో దెబ్బ తప్పదు**

**నెల్లూరు, ఆగస్టు 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

వైఎస్ఆర్సిపి నేతలు నిరుద్యోగుల పేరుతో ఆడుతున్న రాజకీయ నాటకాలను, వారి దొంగ దీక్షలను డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఎండగట్టారు. నెల్లూరులోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన ఆయన, మెగా డిఎస్సి ద్వారా అత్యంత పారదర్శకంగా 16,347 ఉద్యోగాలను భర్తీ చేసినందుకు ఓర్వలేక వైఎస్ఆర్సిపి తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా డిఎస్సి ఎంపిక విధానంపై విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, ఉన్నతాధికారులు స్పష్టత ఇచ్చినప్పటికీ వైఎస్ఆర్సిపి దుష్ప్రచారం చేస్తోందని డిప్యూటీ మేయర్ ఆరోపించారు. విఆర్ కాలేజ్ సెంటర్ వద్ద చేపట్టిన నిరసనల్లో డిఎస్సి అభ్యర్థుల పేరిట జింజీ విద్యార్థులను కూర్చోబెట్టి దొంగ దీక్షలు చేయించడమే కాకుండా, పవిత్రమైన వెంకటేశ్వర స్వామి గోవింద నామాలను అపహాస్యం చేస్తూ పాటలు పాడి హిందూ మనోభావాలను దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి పేపర్ ద్వారా కల్పిత వార్తలు రాయిస్తూ ప్రజలను పక్కదోవ పట్టించే కుట్రలు చేస్తున్నారని, 20 లక్షల ఉద్యోగాల కల్పన కోసం ప్రభుత్వం కష్టపడుతుంటే వైఎస్ఆర్సిపి అడ్డుపడుతోందని విమర్శించారు. భగవంతుడితో, నిరుద్యోగులతో ఆడుకుంటున్న వైఎస్ఆర్సిపికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ది.

# గుంటూరు లోని (పెన్షనర్స్ మీటింగ్ హాల్)నందు జరిగిన ప్రతిభా పురస్కారాలు

**జనసముద్రంన్యూస్, ఆగష్టు 09;**



గుంటూరు లోని పెన్షనర్స్ మీటింగ్ హాల్ నందు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన అతిథులకు, అధ్యక్షులకు, సలహాదారులకు, కార్యవర్గ సభ్యులకు మరియు కుల బాంధవులకు శ్రీ చౌడేశ్వరి తొగటరి క్షత్రియ సేవా సంఘం తరుపున కృతజ్ఞతలు మరియు ధన్యవాదములు తెలియజేసుకుంటున్నామన్నారు. అలాగే ప్రతిభాపురస్కారాలు పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేస్తున్నట్లు

శ్రీ చౌడేశ్వరి తొగటవీర క్షత్రియ సేవా సంఘం, గుంటూరు జిల్లా వారు తెలిపారు.

# రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలి:-రెహానా

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 09:- డిండి :-**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల వ్యవసాయ అధికారి రెహనా ఆదివారం ఎర్రారం గ్రామంలోని పంట పొలాలను సందర్శించి,బీడు భూములను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పొలాలను బీడుగా ఉంచకుండా కంది,మినుము,పెసర వంటి ఆరుతడి పప్పుధాన్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఆరుతడి పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలు,నేల సారవంత పెంపు,తక్కువ నీటి వినియోగం గురించి రైతులకు అవగాహన కల్పించారు. కొంతమంది రైతులు పెసర సాగు చేసేందుకు అంగీకరించినట్లు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రారం గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వరసాల లక్ష్మయ్య, ఉపసర్పంచ్ అబ్దుల్ సామి, రైతులు పాల్గొన్నారు.

# 6వ వార్డు లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం - ప్రతి ఇంటికి జూలకంటి కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 9;**



మాచర్ల పట్టణంలోని 6వ వార్డు లో ఇంటింటికీ తెలుగుదేశం – ప్రతి ఇంటికి జూలకంటి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వార్డు లోని ప్రతి ఇంటికి వెళ్లి రెండేళ్ల పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య, మాచర్ల పట్టణ మాల మహానాడు, 25వ వార్డు అధ్యక్షులు దొడ్డా చంద్రశేఖర్ రావు, 6వ వార్డు అధ్యక్షులు దేగల యాకోబు, 69వ బూత్ ఇంచార్జ దేగల కమలాకర్, యూనిట్ ఇంచార్జ సంతోష్, వార్డు సెక్రటరీ కందుల రవి, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో రాయితీ ధరలకు బీపీటీ బియ్యం విక్రయాలు

**నెల్లూరు, ఆగస్టు 9 జనసముద్రం జిల్లా ప్రతినిధి**



జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నెల్లూరు కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ చాంబర్లో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులు, రైతు బజార్ల ద్వారా రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఆధారంగా బీపీటీ బియ్యాన్ని రాయితీ ధరలకు విక్రయించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.దీని ప్రకారం బీపీటీ స్టీమ్ బియ్యం కిలో రూ.62 విలువైన బియ్యాన్ని రూ.52కు, బీపీటీ పచ్చి బియ్యం కిలో రూ.58 విలువైన బియ్యాన్ని రూ.50కు విక్రయించనున్నారు.ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కోరారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఐ. పుల్లయ్య, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డిప్యూటీ కలెక్టర్ సోమ్లా నాయక్, ఏఎస్వో చల్లా లక్ష్మీనారాయణ రెడ్డి, సీఎస్డీటీలు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యా ,వైద్యం అందరికీ ఉచితంగా ఇవ్వాలి

- నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి, నిరుద్యోగ భృతి ఇవ్వాలి
- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా నర్సరావుపేట, ఆగష్టు 9;**

బీజేపి విధానాలను నిరసిస్తూ ఆగస్టు 6 నుండి 15 వరకు ప్రచారాలు, పాదయాత్రలు, సెప్టెంబర్ 1న జరుగు ఛలో ఢిల్లీ జయప్రదం చేయాలని, సిపిఐ ఆధ్వర్యంలో ఆగష్టు 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరుగుతున్న పాదయాత్రలు సందర్భంగా ఆదివారం 25వ వార్డు చెరువులో సిపిఐ ప్రచార పాదయాత్రను ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే నిత్యవసర ధరలు, పెట్రోల్, డీజిల్ పేదలకు తక్కువ ధరలకు ఇస్తాము అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్న ధరలను పెంచి పెను బారాలు ప్రజలపై మోపారు అని అన్నారు. దేశంలో ఉన్న విద్యార్థులు అందరికి ఉచితంగా విద్యా ,వైద్యం అందిస్తామని చెప్పి, కేజీ టూ పీజీ వరకూ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు నిధులు ఇవ్వకుండా, కార్పొరేట్,





ప్రైవేట్ విశ్వవిద్యాలయను ప్రోత్సహిస్తున్నారు అని వారు మోడీ ప్రభుత్వం పై దయపెట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ లేకుండా, మందులు, ఎక్స్రేలు, రక్తపరీక్షలు చేయడానికి సిబ్బంది లేక ప్రజలకు నాణ్యమైన వైద్యం అందక ప్రైవేట్ ఆసుపత్రులుకు వెళ్లడానికి డబ్బులు లేక ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. మోడీ ప్రభుత్వం మేం అధికారంలోకి వస్తే ఎస్ బ్యాంకులో ఉన్న నల్ల డబ్బును తీసుకొని వచ్చి ప్రజలకు పంచుతామని చెప్పి బడాబడా కార్పొరేట్ కంపెనీలకు బ్యాంకులలో రుణాలు తీసుకొని కట్టకుండా దేశం నుండి విడిచి ఇతర దేశాలకు వెళ్ళిపోతా ఉంటే వారిపై చర్యలు తీసుకోకుండా మోదీ ప్రభుత్వం కాపాడుతున్నారని అన్నారు. దేశంలో ఉన్న నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం రెండు కోట్ల వరకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి 12 సంవత్సరాలు దాటిన ఇంత వరకు కోటి ఉద్యోగాలు ఇవ్వలేదని వారన్నారు. మోదీ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ప్రజలు, యువజన, విద్యార్థి, కార్మిక, రైతులును మోసం చేశారని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం వలన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిన అమలు చేయకుండా, కార్మికుల హక్కులను మోడీ ప్రభుత్వం కాల రాస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు పేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు కట్టిస్తామని చెప్పి అధికారంలోకి రెండు సంవత్సరాలు దాటిన ఇంతవరకు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు ఇవ్వడంలో ప్రభుత్వం చోద్యం చూస్తుందని, అర్హులైనవారికి వృద్యాప, వితంతు, వికలాంగ వారికి పెన్షన్లు ఇవ్వాలని, పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని లేకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సత్యనారాయణ రాజు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ నాయకులు యు.రాజు, మదన్ మోహన్ రాజు, బ్రహ్మయ్య, కోయ శీను, జూపల్లి వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొర్రాలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

- జెండా ఆవిష్కరించిన సర్పంచ్ జన్ని అప్పారావు --- ఆదివాసీల హక్కులు, సంస్కృతి, అభివృద్ధిపై అవగాహన

**అనంతగిరి జనసముద్రం న్యూస్ , ఆగస్టు 9:**

బొర్రా గ్రామ పంచాయతీ పరిధిలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ జన్ని అప్పారావు జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ, విద్య, ఉపాధి, అభివృద్ధి తదితర అంశాలపై నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కేవలం ఒక వేడుకకు మాత్రమే పరిమితం కాకుండా, తరతరాలుగా అడవులు, కొండలు, ప్రకృతితో మమేకమై జీవిస్తున్న ఆదివాసీ సమాజం యొక్క హక్కులు, ఆత్మగౌరవం, అస్తిత్వం, సంస్కృతి మరియు భవిష్యత్తు గురించి చర్చించుకునే ముఖ్యమైన రోజని పలువురు పేర్కొన్నారు. ఆదివాసీల జీవన విధానంలో ప్రకృతికి ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉందని, అడవులు, జల వనరులు, భూములు తమ జీవనాధారాలని అన్నారు.

ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధి అవసరమే అయినప్పటికీ, అభివృద్ధి పేరుతో స్థానికుల హక్కులు, జీవనాధారాలు, సంప్రదాయాలు దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో భూమి హక్కులు, అటవీ హక్కులు,





విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, ఉపాధి వంటి మౌలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

ఆదివాసీ యువత విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదే సమయంలో ఆదివాసీ పిల్లలు తమ మాతృభాష, సంప్రదాయాలు, కళలు, ఆచారాలు, సంస్కృతిని మరచిపోకుండా వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. గిరిజన మహిళలు, యువత సాధికారతకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని, స్థానికంగా లభించే వనరులతో ఉపాధి అవకాశాలను పెంచాలని, గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని కోరారు. ఆదివాసీల సంప్రదాయ జ్ఞానం, ప్రకృతి పరిరక్షణ పద్ధతులు సమాజానికి ఎంతో విలువైనవని, వాటిని గౌరవించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో బొర్రా ఎంపీటీసీ కె. అరుణ నవీన్, స్థానిక న్యాయవాది శ్రీ సోమేల రాంబాబు, వార్డు సభ్యులు కె. సుబ్బారావు, జి. దేవకుమార్, పాస్టర్ డి. దానిల్, పెసా కమిటీ సభ్యులు కె. బాబురావు, ఇతర సభ్యులు, బొర్రా గిరిజన వర్తక సంఘం సభ్యులు పి. చిన్న, కొన్నాపురం మాజీ సర్పంచ్ జి. రఘునాథ్, ఆర్ఎంపీ, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆదివాసీ సమాజం ఐక్యతను చాటుతూ, తమ హక్కుల పరిరక్షణకు, తమ సంస్కృతి--సంప్రదాయాల పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల అభివృద్ధి అంటే వారి భూమి, సంస్కృతి, హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడుతూ ముందుకు తీసుకెళ్లడమే అనే సందేశాన్ని కార్యక్రమం ద్వారా వెల్లడించారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బొర్రా గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆదివాసీ ఐక్యతకు, హక్కులపై అవగాహనకు ప్రతీకగా నిలిచింది. ఆదివాసీ సమాజం అభివృద్ధి, సంక్షేమం కోసం భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని పాల్గొన్న వారు ఆకాంక్షించారు.

జై ఆదివాసీ!

# డీఎస్సీ అవకతవకలపై ద్వారకాతిరుమలలో వైఎస్ఆర్సిపి రిలే నిరాహార దీక్ష.

- విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 9 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

డీఎస్సీ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు.పార్టీ అధిష్టానం, మాజీ హోంమంత్రి తానేటి వనిత ఆదేశాల మేరకు ద్వారకాతిరుమల మండల నాయకులు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. డీఎస్సీ కోసం సంవత్సరాలుగా కష్టపడుతున్న నిరుద్యోగ యువతకు అన్యాయం జరుగుతోందని, వారికి అండగా నిలిచేందుకు పోరాటం చేస్తున్నామని నాయకులు తెలిపారు.నియామక ప్రక్రియపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలు, ఆవేదనలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఎంపిక ప్రక్రియలో అవకతవకలు జరిగితే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని




**డీఎస్సీ అవకతవకలను నిరసిస్తూ ద్వారకాతిరుమలలో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు.**

కోరారు.విద్యాశాఖలో ఇంతటి వివాదం తలెత్తిన నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించాలని, అభ్యర్థుల సందేహాలకు సమాధానం చెప్పాలని స్పష్టం చేశారు. పూర్తి పారదర్శకతతో విచారణ జరిపి నిరుద్యోగులకు న్యాయం చేయాలని, అవకతవకలు రుజువైతే బాధ్యులపై చర్యలతో పాటు మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ఆటలాడితే సహించబోమని, అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.వైసీపీ డిమాండ్లు

డీఎస్సీ అభ్యర్థులకు తక్షణ న్యాయం,నియామక ప్రక్రియపై సమగ్ర విచారణ,అవకతవకలకు బాధ్యులపై చర్యలు,విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత,మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, ఎంపీటీసీ రుద్ర వెంకట శివాజీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు అచ్యుత ఏసుబాబు, బొండాడ సాక్షికి, భోగరాజు చిన్ని, దూలపల్లి ప్రసాద్, చిలుకూరి చంద్రశేఖర రావు, ఉక్కుర్తి వెంకటరావు, బొంతు శ్రీనివాస్, గోపాలపురం నియోజకవర్గం ఆర్టిఐ ఇన్చార్జి బాలం, జిల్లా వైయస్ఆర్సీపీ సోషల్ మీడియా సెక్రెటరీ వసంతాటి శ్రీనివాస్, జంగా కృష్ణారెడ్డి, పాకలపాటి భీమేశ్వరరావు, షేక్ అన్సారీ, గుర్రాల లక్ష్మణరావు, నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు రామాయణం నాగచారి పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చాత్రోపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

వారంతా 39 ఏళ్ల నాడు ఖమ్మం ప్రభుత్వ టీచర్ శిక్షణా కేంద్రం (టిటిసి)లో శిక్షణ పొందిన చాత్రోపాధ్యాయులు. 90 శాతం మందికి పైగా ఉపాధ్యాయులుగా పనిచేసిన వారే. వివిధ జిల్లాల్లో పనిచేసి కొందరు పదవి -విరమణ చేయగా కొందరు ఉద్యోగం చేస్తున్నారు. నాటి మధుర స్మృతుల్ని నెమరువేసుకునేందుకు కలవాలనుకున్నారు. 1987 -1988 టిటిసి బ్యాచ్ చాత్రోపాధ్యాయులు. ఓ నలుగురు మిత్రులు కలిసి ఒక వాట్సాప్ గ్రూప్ తయారు చేశారు. ఎవరుకు తెలిసిన -వారిని వారు ఆ గ్రూపులో యాడ్ చేశారు. 200 మంది ఉన్న ఈ బ్యాచ్లో 150 మందికి పైగా యాడ్ అయ్యారు. అనుకున్నదే - తడువుగా ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు



చేసుకోవాలనుకున్నారు. ఆదివారం నగరంలోని ఓ హోటల్లో సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. మహబూబ్ నగర్, వరంగల్, మహబూబాబాద్, హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల నుంచి 100 -మందికి పైగా హాజరయ్యారు. ఇన్నేళ్ల తర్వాత కలుసుకున్న వారిలో ఆనందం వెల్లివిరిసింది. ఆనాటి మధుర స్మృతుల్ని నెమరువేసుకున్నారు. తమ తమ కుటుంబాలను పరిచయం చేసుకున్నారు. ఆనాడు ట్రైనింగ్ సెంటర్లో జరిగిన సంఘటనలు గుర్తు చేసుకుని 60లో 20కి వెళ్లారు. నాటి గురువులని సన్మానించారు. ఉదయం నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు సందడి చేశారు. కార్యక్రమ ఏర్పాట్లను ఆనాటి టిటిసి రిప్రజెంటివ్లు చింతమనేని వెంకటేశ్వరరావు, రవీంధర్రెడ్డి లతో పాటు ఖమ్మంకు చెందిన మోహన్దాస్, బాబురావు, ఎ. నాగేశ్వరరావు, ఎం. నరసింహులు, విజయ్లు పర్యవేక్షించారు.

# జగిత్యాల జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో మహా బోనాల జాతర

- ఈ నెల11న మినీ స్టేడియం నుంచి పోచమ్మతల్లి ఆలయం వరకు ఊరేగింపు
- 51 రకాల బోనాలతో అమ్మవారికి సమర్పణ.. కళాకారుల వెల్లడి





**(జన సముద్రం) జగిత్యాల జిల్లా జగిత్యాల:**

జగిత్యాల జిల్లా కళాకారుల ఖిల్లా అని, ఎంతోమంది కళాకారులకు ఈ గడ్డ పుట్టినిల్లు అని జానపద కళాకారులు పేర్కొన్నారు. కళలనే నమ్ముకుని జీవిస్తున్న కళాకారులు ఎంతోమంది ఉన్నారని, వివిధ కళారూపాలకు చెందిన 64 కళల కళాకారులు సమాజానికి తమ వంతు సేవ అందిస్తున్నారని తెలిపారు. పట్టణంలోని స్థానిక ప్రెస్క్లబ్లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కళాకారులు మాట్లాడుతూ

ఈ నెల 11వ తేదీన జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియంలో మహా బోనాల జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 64 కళలకు చెందిన కళాకారులంతా ఏకతాటిపైకి వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మినీ స్టేడియం నుంచి ప్రారంభమయ్యే బోనాల జాతర పాత బస్టాండ్, తహసీల్ చౌరస్తా, టవర్ సర్కిల్ మీదుగా పోచమ్మవాడలోని పోచమ్మతల్లి ఆలయం వరకు కొనసాగుతుందని చెప్పారు. అక్కడ అమ్మవారికి 51 రకాల బోనాలను సమర్పించి కార్యక్రమాన్ని ముగించనున్నట్లు వివరించారు. జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల జాతరను విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో రచయితలు ఎస్వీ మల్లిక్ తేజ, ఎండి అభి, పీఎల్ రెడ్డి, మామిడి మౌనిక, ఎములవాడ మహిపాల్, గాయకులు నడిగడ్డ రాజు లక్ష్మీ, గీతా, చుంచు మల్లేశం, దాగడ్ క్రాంతి, గంగాధర్ నాయక్, నటి సిరి, యాంకర్ నమిలకొండ సాకేత్, గాయకులు అల్లునూరి ప్రదీప్ కుమార్, సంగెం బాబు, మల్యాల సతీష్, డాన్స్ మాస్టర్లు చిరంజీవి, చాంద్ పాషా, నలువాల రాము, రాజేష్, ఆర్టిస్టులు కచ్చు మహేష్, శ్రీనివాస్, కొడిపెల్లి అభి, గడ్డం మోహన్ రెడ్డి, పాడ్ ప్లేయర్ సందీప్ రావుతో పాటు బోనాల జాతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి వైఎస్ఆర్సిపి ఆర్థిక సాయం

**పుల్లలచెరువు, ఆగస్టు 10 ( జన సముద్రం న్యూస్ )**



మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చేందుకుగాను వైయస్సార్సీపీ నాయకులు రూ 10 వేల రూపాయలను అందజేశారు. మండల కేంద్రమైన పుల్లలచెరువు సుగాలి తండా కు చెందిన రామావత్ రాంబాబు నాయక్ మోటార్ సైకిల్ పైనుంచి ప్రమాదవశాత్తు జారిపడి శుక్రవారం రాత్రి మృతి చెందడం జరిగింది. ఈ నేపథ్యంలో మండల వైఎస్సార్సీపి నాయకులు ఆదివారం నాడు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే వారి కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చేందుకుగాను రూ. 10 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు, వైయస్సార్సీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొర్లకుంట జానకి రఘు, కంచర్ల ఏడుకొండలు, బడిపాటి ఆనందరావు, కంచర్ల దినేష్, నక్కా అంజిబాబు, రామావత్ హరినాయక్, నక్కా గంగరాజు, వంకరబోయిన అంజి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ హృదయ్” అధినేత వంగా సాంబశివరెడ్డి అకాల మృతి పట్ల ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి దిగ్భ్రాంతి.



నగరంలోని ప్రముఖ విద్యాసంస్థ నిర్మల్ హృదయ్ స్కూల్ అధినేత వంగా సాంబశివ రెడ్డి గుండెపోటుతో అకాల మరణం చెందారన్న విషయం తెలుసుకొని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి అకాల మరణం విద్యా రంగానికి తీరనిలోటు అని పేర్కొన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. ఆదివారం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.